

మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజుకు తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న గ్రీన్‌కాలనీ ముదిరాజ్ సంఘం సభ్యులు



సిద్దిపేట 6వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ సాయికుమార్, కార్యకర్తలు



నంగునూరు : ఘనపూర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## మంత్రి హరీశ్‌రావుకే మా మద్దతు

### తీర్మాన పత్రం అందజేసిన గ్రీన్‌కాలనీ ముదిరాజ్ సంఘం సభ్యులు

సిద్దిపేట, నవంబర్ 7 : సిద్దిపేట నియోజకవర్గంలోని అన్ని సంఘాలు ఏకతాటిపైకి వచ్చి మంత్రి హరీశ్‌రావుకు తమ మద్దతు తెలుపుతున్నాయి. మంగళవారం సిద్దిపేట పట్టణంలోని నూతనంగా ఏర్పాటు చేసిన గ్రీన్ కాలనీ ముదిరాజ్ సంఘం మంత్రికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ తీర్మాన పత్రాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ జంగింటి కనకరాజు, సిద్దిపేట ముదిరాజ్ సంఘాల అధ్యక్షుడు మిద్దె రవి, బీఆర్ఎస్ నాయకులు అలకుంట మహేందర్‌కు అందజేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ పట్టణ జేఏసీ అధ్యక్షుడు చెంది శ్రీనివాస్, జేఏసీ నాయకులు పడిగె ప్రశాంత్, జిల్లెల్ల సుధాకర్, తోడెంగెల నవీన్‌తో పాటు ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

#### సిద్దిపేట ప్రగతి పుస్తకాల పంపిణీ

మంత్రి హరీశ్‌రావుకు మద్దతుగా పట్టణంలోని ఆయా వార్డుల్లో కౌన్సిలర్లు ఇంటింటికీ తిరుగుతూ నవ సిద్దిపేట పుస్తకాన్ని పంచుతూ బీఆర్ఎస్‌కే ఓటు వేయాలంటూ ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం పట్టణంలోని 6వ వార్డులో వడ్లకొండ సాయికుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సాయి కుమార్ మాట్లాడుతూ సిద్దిపేటలో మంత్రి హరీశ్‌రావుకు లక్షన్నర మెజార్టీయే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు.

#### ఘనపూర్‌లో గడప గడపకూ ప్రచారం

నంగునూరు, నవంబర్ 7 : మండలంలోని ఘనపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు విజయ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ తిరుగుతూ సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులు పాల్గొన్నారు.



సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డికి తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న మున్నూరు కాపు సంఘం నాయకులు

### మున్నూరు కాపు సంఘం మద్దతు

సిద్దిపేట అర్బన్, నవంబర్ 7 : మండలంలోని ఎన్సాన్‌పల్లి గ్రామ మున్నూరు కాపు సంఘం సభ్యులు మంత్రి హరీశ్‌రావుకు మద్దతు తెలిపారు. మంగళవారం సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డికి తీర్మాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికే ఆదర్శంగా సిద్దిపేట నియోజకవర్గాన్ని నిలిపిన మంత్రి హరీశ్‌రావు, బీఆర్ఎస్‌కే తమ మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

### చిన్నకోడూరులో జోరుగా ప్రచారం

చిన్నకోడూరు, నవంబర్ 7 : మండలంలో మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు లక్షన్నర మెజార్టీ రావాలని మంగళవారం బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో నాయకులు ప్రచార రథాన్ని ప్రారంభించారు. ప్రతి గ్రామంలో 100 ఓట్లకు ఒక ఇన్‌చార్జిని నియమించడంతో ఆయా గ్రామాల్లో సర్వే పూర్తి చేశారు. నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాల పంచుతూ మంత్రికే ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. అల్లీపూర్‌లో 100 ఓట్ల సర్వే పూర్తి చేసి మండల నాయకులు వైస్ ఎంపీపీ పాపయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఉమేశ్‌చంద్రకు అందజేశారు. మంత్రికే మా ఓటు వేస్తామని ఏకగ్రీవ తీర్మానాలు కొనసాగుతున్నాయి. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కామని శ్రీనివాస్, బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు గుండెల్లి వేణు, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గంగాపూర్‌లో కరపత్రాలు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చెర్లఅంకిరెడ్డిపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రవీందర్‌రెడ్డి



రాఘవాపూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

### కారు గుర్తుకే ఓటేయండి

సిద్దిపేట రూరల్, నవంబర్ 7 : మండలంలోని రాఘవాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కోడూరి రమేశ్ పాల్గొన్నారు.

### రాఘవాపూర్‌లో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

సిద్దిపేట రూరల్, నవంబర్ 7 : మండలంలోని రాఘవాపూర్‌లో మంగళవారం బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాసరావు, ఎంపీపీ శ్రీదేవీరామచందర్‌రావు, బీఆర్ఎస్ యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రాఘవాపూర్‌లో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న పార్టీ నాయకులు

### మంత్రి హరీశ్‌రావుకు నాయీబ్రాహ్మణుల మద్దతు

సిద్దిపేట, నవంబర్ 7: నాయీ బ్రాహ్మణుల సంక్షేమం కోసం పాటుపడిన బీఆర్ఎస్ వైపే తామంతా ఉంటామని, సిద్దిపేటలో మంత్రి హరీశ్‌రావుకు లక్షన్నర మెజార్టే లక్ష్యంగా పనిచేస్తామని నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు అన్నారు. సిద్దిపేటలోని శివానుభవ మండపంలో నియోజకవర్గంలోని నాయీ బ్రాహ్మణులు హరీశ్‌రావుకే ఓటు వేస్తామని తీర్మాన పత్రాన్ని మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, నర్సింగ్ కౌన్సిల్ మెంబర్ పాల సాయిరామ్ సమక్షంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సంపత్‌రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, బీఆర్ఎస్ నాయకులు మోహన్‌లాల్, ధర్మ ముదిరాజ్, నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.



సిద్దిపేట : బీఆర్ఎస్ నాయకులకు ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న నాయీ బ్రాహ్మణులు

#### అభివృద్ధి ప్రదాతను గెలిపించుకుందాం

సిద్దిపేట టౌన్, నవంబర్ 7 : సిద్దిపేట అభివృద్ధి ప్రదాత మంత్రి హరీశ్‌రావును లక్షన్నర మెజార్టీతో గెలిపించుకుందామని బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. 11వ వార్డు కౌన్సిలర్ దాసరి భాగ్యలక్ష్మి శ్రీనివాస్ యాదవ్ నేతృత్వంలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సిద్దిపేట టౌన్ : 11 వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**DISTRIBUTORS WANTED**

★ Wanted 4G బ్రాండ్ పరోటా (Parota) ప్యాకెట్స్ మార్కెటింగ్ మరియు సేల్స్ కొరకు మండలాలు మరియు జిల్లాల వారీగా డిస్ట్రిబ్యూటర్లు కావలెను. 8074422844.
NT-320905-AII

**CHANGE OF NAME**

★ NEGURI PRAVEEN PETER, S/o. Mahipal Reddy, H.No. 5-50, V/o. Jakkapur, Narayanaraopet Mandal, Siddipet Dist., T.S., have My Name Changed as NEGURI PRAVEEN REDDY, S/o. Mahipal Reddy.
NT-316810

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.